**Bible Stories for Children to Read and Color**

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 7-యేసు శోధింపబడుట

(THE TEMPTATION OF JESUS)



సమర్పించినవారు



# 7-యేసు శోధింపబడుట (THE TEMPTATION OF JESUS)

*మత్తయి 4:1-11*

యేసు బాప్తిస్మం పొందిన తరువాత, దేవుడు ఆయనను అరణ్యములోనికి నడిపించెను. యేసు అక్కడఉన్న సమయంలో అపవాది తన తంత్రము ద్వారా యేసు చేత తప్పును చేయించుటకు ప్రయత్నించెను. అపవాది తన తంత్రముతో యేసు దేవుని వాక్యమును విశ్వసింపకుండా చేసి దేవునికి బదులుగా తనను యేసు ఆరాధించాలని ప్రయత్నించాడు. ఈ శోధనకాలములో యేసు దేవుని వాక్యముయొక్క సహాయమును తీసుకొన్నాడు.

శోధన కాలములో యేసు దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా ఏమియు చేయకుండుట చూచిన అపవాది యేసు విడచి వెళ్ళెను. అప్పుడు పరలోకమునుండి దేవదూతవచ్చి యేసుకు పరిచర్య చేసెను. యేసు ఇవన్నియు ఎందుకు చేశాడంటే మనము కూడా దేవుని వాక్యము సహాయంతో అపవాదిని జయించి రక్షింపబడి పరలోకమునకు వెళ్ళుటకు మాదిరికరముగా యేసు ఇవన్నియు జరిగించెను.

ప్రార్థన

ప్రియమైన యేసు, మీరు పాపులకు స్నేహితుడుగా ఉన్నారు. మీరు మాకొరకు మరణించి మా నిమిత్తము ఆజ్ఞలన్నిటిని నెరవేర్చారు. ఇందువలన మేమందరము యేసును మారక్షకుడుగా నమ్ముచున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

1 యోహాను 3:8

"అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను."

# సర్పము



పాముసు గురించి అనేకసార్లు బైబిల్‌గ్రంథములో వ్రాయబడినది. సాధారణంగా ఈ సర్పము చెడుకును లేదా ప్రమాదమునకు గుర్తుగా చెప్పబడినది. అదేవిధంగా సర్పము సాతానుకు ప్రతినిధిగా చెప్పబడినది.

ప్రకృతిలో చాలా రకములైన పాములు కలవు. ఎక్కువ పాములు ప్రమాదకరమైనవి కావుకాని కొన్ని మాత్రమే ప్రమాదకరమైనవి. అయితే ఈ పాములు ఈలోకములో మనకు హానికరమైన అనేక జీవులను తిని ప్రజలకు ఎంతో సహాయము చేయుచున్నవి.

అరణ్యంలో సాతాను యేసును మూడు సార్లు శోధించాడు. ఆ ఆత్మీయ యుద్ధాన్ని జయించుటకు యేసు దేవుని వాక్యపు శక్తిని ఉపయోగించి సాతానును జయించాడు. (మనం సాతానుతో యుద్ధం చేయునప్పుడు బైబిల్‌లోని దేవుని వాక్యం మనలను రక్షిస్తుంది.) సాతానుతో పోరాడి వానిని జయించుటకు యేసు ఈ క్రింది మూడు బైబిల్ వాక్యాలను వినియోగించినాడు.

## మత్తయి 4:4

"'మనుష్యులను బ్రతికించేది కేవలం ఆహారం మాత్రమే కాదు. కాని దేవుడు పలికిన ప్రతి మాటవలన బ్రతకగలడు' అని వ్రాసారు" అని అన్నాడు.

## మత్తయి 4:7

యేసు వానితో,

"'నీ ప్రభువైన దేవుణ్ణి పరీక్షించరాదు!' అని కూడా వ్రాసి వుంది" అని అన్నాడు.

## మత్తయి 4:10

యేసు:

"సైతానా! నా ముందునుండి వెళ్ళిపో! ఎందుకంటే 'నీ ప్రభువైన దేవుణ్ణి ఆరాధించాలి. ఆయన సేవ మాత్రమే చెయ్యాలి!' అని కూడా వ్రాసి వుంది" అని అన్నాడు.

Translated by CLCI Bible College - Nidubrolu